క్లుప్తంగా

న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు



న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా ధికారి సంస్థ ఆదేశాల మేరకు గురువారం గర్భస్థ శిశు సంరక్షణ దినోత్సవ సందర్భంగా సాయి బాలాజీ టౌన్షిప్ వద్ద గల అంగన్‌వాడీ సెంటర్-8 నందు మండల న్యాయ సేవా ధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముళ్లపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉప యోగపడేలా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సూపర్‌వైజర్ కె.లక్ష్మి, అం గన్‌వాడీ కార్యకర్తలు జగదీశ్వరి, వరలక్ష్మి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సెక్రటరీగా గంగాధర్



సెక్రటరీ గంగాధర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

కామవరపుకోట: సొసైటీ సెక్రటరీగా నల్లూరి గంగాధర్ నియమితులయ్యారు. ఈ సందర్భం గా ఆయనను కలిసి పలువురు శాలువాతో సత్కరించ, శుభాకాంక్షలు తెలిపారు. సెక్రెటరీ గంగాధర్ మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా వారికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, పొన్నబోయిన సురేష్, సొసైటీ సిబ్బంది సుధాకర్, తైదుల భూషణం, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుడి వార్షిక కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న కార్తీకమాస సప్తాహ మహోత్సవాల్లో భాగంగా గురువారం ఉపా లయం శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు ప్రాతః కాలార్చన, తోమాలసేవ, గోపూజ. నిత్య హోమబలిహరణలు నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.


ప్రతిభ స్కూల్‌ను పరిశీలించిన ఎస్సై



స్కూల్ యాజమాన్యంతో మాట్లాడుతున్న ఎస్సై షేక్ జబీర్

జంగారెడ్డిగూడెం: ఆగంతకుడు స్కూల్‌కి వచ్చి తమ పిల్లలను తీసుకువెళ్లే ప్రయత్నం చేశాడని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం ఎస్సై షేక్ జబీర్ స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా అజ్ఞాత వ్యక్తి ఎవరు, ఎప్పుడు వచ్చాడు, ఎవరిని తీసుకువెళ్లే ప్రయత్నం చేశారు, తదితర విషయాలను విచారించారు. అలాగే స్కూల్ సీసీ కెమెరాలను పరిశీలిం చారు. విద్యార్థులకు సంబంధించిన తల్లిదం డ్రులు, బంధువులు వస్తే మాత్రమే బయటకు పంపాలని ఎస్సై యాజమాన్యానికి సూచిం చారు. కాగా స్కూల్‌కు చెందిన రహదారి వైపు ఉన్న సీసీ కెమేరా పనిచేయడం లేదని తెలప డంతో వెంటనే మరమ్మతులు చేయించి సీసీ కెమేరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం



మిషన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: విద్యార్థులు వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని మహిళా సాధికారిత విభా గపు కో- ఆర్డినేటర్ టి.ఝాన్సీరాణి అన్నారు. సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శానిట రీ న్యాప్కిన్స్ డిపాజిట్ మిషన్, భాష్పీకరణ మిషన్‌ను గురువారం ఏరియా ప్రభుత్వ ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మేరీ కమలా ప్రారంభించారు. టి.ఝాన్సీ రాణి మాట్లాడు తూ ఈ మిషన్ విద్యార్థినులకు చాలా ఉపయో గకరంగా ఉంటుందని తెలిపారు. మహిళా సాధికారిత విభాగపు మెంబర్లు ఆర్.విజయ దీపిక, కేవీవీ శిరీష, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పశు గణన.. లెక్క పక్కా



ఇంటింటికీ వెళ్లి పశుగణన చేస్తున్న సిబ్బంది



పశువులు

- మన్యంలో ముమ్మరంగా జంతువుల లెక్కింపు నిర్వహిస్తున్న సిబ్బంది
- ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న శిక్షణ పొందిన సిబ్బంది

బుట్టాయగూడెం: గ్రామాల్లో పక్కగా పశు గణన ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ప్రతీ ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ కార్యక్రమం 2019లో ప్రారంభిం చారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో పశు గణనను నిర్వహిస్తుంది. ఆవులు, గేదెలు, ఎద్దులు, గొర్రెలు, మేకలు, కుక్కలు, పందులు, గాడిదలు, గుర్రాలు వంటి మూగజీవాల్లో లెక్కింపు ముమ్మరం గా సాగుతుంది. నవంబర్ 1వ తేదీ నుంచి ప్రారం భమైన ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్‌లు ఇంటింటికీ తిరిగి పక్కాగా లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమయ్యారు. ఈ పశుగణన 2025 ఫిబ్రవరి నెలాఖరు వరకూ జరుగుతుందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ప్రతి రోజూ 20 నుంచి 30 ఇళ్లు తిరిగి సర్వే చేస్తున్నారు.

డివిజన్ పరిధిలో సర్వే ఇలా

పశుగణన సర్వే ఏలూరు, జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మొత్తం ఆయా డివిజన్ల పరిధిలో 169 మంది ఎన్యుమ రేటర్లు, సూపర్‌వైజర్లు సర్వే చేస్తున్నారు. 2025 ఫిబ్రవరికి సుమారు 3,24,850 ఇళ్లు సర్వే చేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాలతో పాటు దెందులూరు, ద్వారకాతిరుమల, ఏలూరు, భీమ డోలు, ఉంగుటూరు, తదితర మండలాల్లో 60 వేల ఇళ్లలో 20 శాతం పశువులను సర్వే చేశారు. మిగిలిన ఇళ్లల్లో కూడా ఫిబ్రవరి నాటికి పశుగణన పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

16 రకాల పశువుల లెక్కింపు

గ్రామాల్లో ఫిబ్రవరి వరకూ జరగనున్న పశుగణనలో 16 రకాల జంతువుల లెక్కింపు చేస్తారు. వీటిలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులతోపాటు ఇతర కొన్ని జంతువులు కలిపి 16 రకాలు ఉన్నాయి. ఈ విషయమై పశుగణన సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. అయితే గతంలో మాదిరిగా కాకుండా గణన చేసే ప్రాంతాల్లోనే ఇం టింటికీ వెళ్లి పరిశీలించి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. అప్‌లోడ్ చేసిన వివరాలను సూపర్‌వై జర్లు పరిశీలిస్తున్నారు. అలాగే జిల్లా స్థాయి అధికా రులు పర్యవేక్షించి పశు గణన పక్కాగా జరిగేలా సిబ్బందికి పలు సూచనలు ఇస్తున్నారు.

పశుగణనకు సహకరించాలి



గ్రామాల్లో నిర్వహిస్తున్న పశుగణన పక్కాగా జరగా లంటే ప్రజలు సహకరించా లి. పశుగణన ప్రచారంలో భాగంగా కిట్లు, ఐడీ కార్డులు ప్రతీ ఇంటింటికీ పోస్టర్లు అంటించే కార్యక్రమాన్ని పూర్తి చేశాం. ప్రజలు పశుగణ నకు సహకరించి సరైన సమాచారం ఇవ్వాలి. అప్పుడే ఎటువంటి పొరపాటు జరగకుండా గణన పక్కాగా ఉంటుంది.

డాక్టర్ టి.గోవిందరాజు, యానిమల్ హస్బెండరీ డిప్యూటీ డైరెక్టర్, ఏలూరు డివిజన్

పశుగణన ఎంతో ఉపయోగం



పశుగణన వల్ల ఎంతో ఉప యోగం ఉంది. పథకాల అమలుకు ఇది అవసరం. పశువులకు ఆహార భద్రత కల్పించడంలోనూ, సం క్రమణ వ్యాధులను నివారించడానికి జీవనో పాధి కల్పించడంలోనూ పశుగణన ఎంతో ఉపయోగపడుతుంది. పక్కాగా పశుగణన లెక్కింపుకు కృషి చేస్తున్నాం.

డాక్టర్ మల్లంపల్లి సాయిబుచ్చారావు, సహాయ సంచాలకులు, జీలుగుమిల్లి

సామాన్యుడి వజ్రాయుధం.. సమాచార హక్కు చట్టం



ద్వారకాతిరుమల: కార్యక్రమంలో పాల్గొన్న రైతులు



పోలవరం రూరల్: సమాచార చట్టంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ద్వారకాతిరుమల: సమాచార హక్కు చట్టం సామా న్యుడి చేతిలో వజ్రాయుధమని మండల వ్యవసా యాధికారి ఎ.దుర్గారమేష్ అన్నారు. స్థానిక మం డల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై రైతులకు గురు వారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవో దుర్గారమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథ కాలు, అభివృద్ధి పనుల వివరాలను తెలుసుకునేం దుకు సమాచార హక్కు చట్టం ఎంతగానో ఉప యోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో రైతుసేవా కేంద్రం అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

కామవరపుకోట: ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవ సాయ అధికారి సి.పవన్‌కుమార్ తెలిపారు. మండ లంలో తడికలపూడి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై రైతులకు, గ్రామస్తులు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్ధేశ్యం పాలనలో పారదర్శకత సాధించడమేనని వివరించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం రూరల్: మండలంలో సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోటరామచంద్ర పురం సాంకేతిక వ్యవసాయ అధికారి బి.సోమశే ఖర్ చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కె.రాంబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: మండలంలోని గురవాయిగూ డెంలో మండల వ్యవసాయ అధికారి కేవీఎస్ పోసా రావు సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005న మొట్ట మొదటి సారిగా వీపీ సింగ్ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వాటి పని తీరును ప్రజలు తెలుసుకోవాలని ఈ చట్టం తీసుకొచ్చారన్నారు. సమాచార హక్కు చట్ట ప్రకారం ఏ పౌరుడైనా సమాచారం కోరితే ప్రభుత్వ అధికారులు 30 రోజుల్లో అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు రైతు శిక్షణ కేంద్రం వ్యవ సాయ సహాయ సంచాలకులు లలిత సుధ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: సమాచారం తీసుకోవడం ప్రతీ పౌరుడి హక్కు అని కేఆర్‌పురం వ్యవసాయ డివిజన్ సహాయ సంచాకులు పీజీ బుచ్చిబాబు అన్నారు. సమాచార హక్కు చట్టంపై రైతులు, రైతు సేవా కేం ద్రం సిబ్బందికి ఎరువులు, విత్తనాలు, పురుగు మం దుల షాపుల యజమానులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వ్యవ సాయ అధికారి కె.లక్ష్మీకుమారి, రైతు సేవా కేంద్రం సహాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: సమాచార హక్కు చట్టంపై రైతు లకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం గురు వారం మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్నకే శవులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమా చార హక్కు చట్టంపై ఉన్న అపోహలను తొలగించి అవగాహన కల్పించారు.

టి.నరసాపురం: సమాచార హక్కు చట్టం ద్వారా రైతులు ఏ శాఖకు సంబంధించిన సమాచారాన్నైనా లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసి పొందొచ్చని మండల వ్యవశాఖాధికారిణి బి.సుమలత తెలి పారు. గురువారం టి.నరసాపురం-2 రైతుసేవా కేంద్రం వద్ద రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం: సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



బుట్టాయగూడెం: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఈ బుచ్చిబాబు



జంగారెడ్డిగూడెం: అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



కామవరపుకోట: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో పవన్‌కుమార్

బాలలను సంరక్షించుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు

చింతలపూడి: శిశు మరణాలను అరికట్టి, బాలలను సంరక్షించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సి.మ ధుబాబు అన్నారు. గర్భస్థ శిశు దినోత్సవం సంద ర్భంగా స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఏరియా ఆసుపత్రిని గురువారం ఆయన సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.నా రాయణ మాట్లాడుతూ కౌమార దశ నుంచే పిల్ల లకు అందించే పౌష్టికాహారంపై తల్లులకు అవగా హన ఉండాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, ఐసీడీ ఎస్ పీఓ మాధవి, న్యాయవాదులు పి.డేవిడ్‌రాజు, ఎస్‌కే ఉవుర్ ఫరూఖ్, కె.దుర్గా భవాని, సోషల్ వర్కర్ ఎండీ అక్బర్ ఆలి, అశోక్‌బాబు, ఎస్సై కుటుంబరావు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ



కొయ్యలగూడెం: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



లింగపాలెం: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ, సమావేశం బయ్యనగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బయ్యనగూడెం ఆరోగ్య ఉపకేంద్రం ఏరియాలో జాతీయ కాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ లక్షణాలు, ప్రాథమిక దశలో గుర్తించడం వలన నివారణ మార్గాల గురించి వైద్యాధికారి వి.సత్యనా రాయణ వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం .గీతారాణి, ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్.సు బ్రహ్మణ్యం, సూపర్‌వైజర్లు ఎస్‌కే బాషా, కె.మరి యమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ ఎం.రవితేజ, హెల్త్ అసి స్టెంట్ కె.మోహన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగపాలెం: ప్రతీ ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీ క్షలు నిర్వహించుకోవాలని కె.గోకవరం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కృష్ణకిషోర్ అన్నారు. మండలం లోని కె.గోకవరంలో గురువారం పీహెచ్‌సీ ఆధ్వ ర్యంలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో హెచ్ఎస్ ఉమామహేశ్వర రావు, హెచ్‌వీ రాణి, హెల్త్ అసిస్టెంట్ విష్ణు, ఎంఎ ల్‌హెచ్‌వీ భరత్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ కరపత్రాల విడుదల

జంగారెడ్డిగూడెం: నవంబర్ 23న జరిగే ఏపీ మున్సి పల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా జన రల్ బాడీ సమావేశం జయప్రదం చేయాలని కోరుతూ గురువారం జంగారెడ్డిగూడెంలో కరప త్రాలు విడుదల చేశారు. అనంతరం ఏపీ మున్సి పల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కూనపా ముల విగ్నేష్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూని యన్ జంగారెడ్డిగూడెం గౌరవ అధ్యక్షుడు జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ అనేక సమస్యలతో సతమతం అవుతున్నా రన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి 23వ తేదీన జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర నాయ కులు కార్యక్రమాలను రూపొందించామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కె వసంతరావు, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు కె.వెంకట్రావు, కార్యదర్శి ఎస్.సుబ్బా రావు, ఉపాధ్యక్షుడు డి.నాగరాజు, అయినాల ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



చింతలపూడి: ధర్నా చేస్తున్న వెలుగు వీఓఏలు



బుట్టాయగూడెం: వినతిపత్రం అందిస్తున్న నేతలు




కుక్కునూరు: ధర్నా చేస్తున్న వీఓఏలు

చింతలపూడి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు వీఓఏల ఆందోళన గురువారం కొనసాగింది. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, ధర్నా చేశారు. ఈ సం దర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షులు నత్తా వెం కటేశ్వరరావు మాట్లాడుతూ వీఓఏలకు బకాయి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్‌కు విన తిపత్రం అందజేశారు.

బుట్టాయగూడెం: వీఓఏలకు చెల్లించాల్సిన 5 నెలల వేతనాలు చెల్లించాలని కోరుతూ జీలుగుమిల్లి వెలుగు వీఓఏలు, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ కె.మంగతయారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు మాట్లాడుతూ వీఓ ఏలపై జరుగుతున్న వేదింపులు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఓఏల నాయకులు ఉడా రమణ, వై. వరలక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మీకుమారి, మంగ పాల్గొన్నారు.

కుక్కునూరు: కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సీఐ టీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుక్కు నూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కి వినతిపత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర గ్రేసి, మెడ వరపు రమాదేవి, యానిమేటర్లు కృపజ్యోతి, అమ్మో జి, అనురాధ, లక్ష్మి, గంగ, లక్ష్మీపార్వతి, గంగ, అరుణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుల శిక్షణలను రద్దు చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

బుట్టాయగూడెం: ఉన్నత పాఠశా లల ప్రధానోపాధ్యాయులకు జరుగుతున్న లీడర్‌షిప్ శిక్షణ తరగతులను రద్దు చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం బుట్టాయ గూడెంలో ఆ సంఘ జిల్లా, మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహిం చారు. రెండు, మూడు జిల్లాలు కలిపి ఒకేచోట రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు, ఎఫ్ఎల్ఎన్ శిక్షణను అదేవిధంగా ప్రధానోపాధ్యాయులకు లీడర్‌షిప్ శిక్షణ కార్యక్రమాలను ఆరు రోజులు నిర్వ హించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయ కులు సరియం నాగేశ్వరరావు, తెల్లం గంగరాజు, వంకా శ్రావణ సంధ్య, కూసం రమేష్, నూపా పార్వతి, కోర్సా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

బుట్టాయగూడెం: మండలంలోని మారుమూల గ్రామమైన ముంజులూరులో ఎన్టీఆర్ ట్రస్ట్, గోరంట్ల సీతారాం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రాజమండ్రి వైద్యులు గోరంట్ల రవిరాం కిరణ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ కెచ్చెల ముక్కారెడ్డి, ఎంపీటీసీ మడకం వెంకటలక్ష్మి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ జె. సురేష్, న్యాయవాది ఉద్దండం ఏసుబాబు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

లింగపాలెం: మండల పరిషత్ సర్వసభ్య సమా వేశం శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షురాలు ముసునూరి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుం దని ఎంపీడీవో కె వాణీ తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పక పాల్గొనాలని ఎం పీడీవో కోరారు.

గోవింద మాలధారణ చేసిన భక్తులు

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దీక్షను 30 మంది భక్తులు గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు వారి మెడలో మాలలను వేశారు. అనం తరం దీక్ష చేపట్టిన వారు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

మానవత ప్రోత్సాహం

జంగారెడ్డిగూడెం: మానవత ఆధ్వర్యంలో చదరం గం క్రీడాకారిణికి గురువారం ప్రోత్సాహం అందిం ది. ఈ నెల 15 నుంచి 21 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి చదరంగం పోటీల్లో పాల్గొన నున్న కన్నా సోనాలి శ్రీమణి కార్తీకకు మానవత మండలాధ్యక్షులు అయినాల రమణమూర్తి ఆధ్వ ర్యంలో మొత్తం రూ.14 వేలు అందించినట్టు చెప్పారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

చింతలపూడి: ఎక్సైజ్ అధికారులు గురువారం రేచర్ల గ్రామంలో దాడులు నిర్వహించారు. దాడుల్లో గగ్గ లోతు జానకి అనే మహిళను అరెస్ట్ చేసి ఆమె నుం చి రెండు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకు న్నట్లు సీఐ పి.అశోక్ తెలిపారు. దాడుల్లో ఎస్సైలు అబ్దుల్ ఖలీల్, ఆర్‌వీఎల్ నరశింహారావు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

పోలవరం రూరల్: పోలవరం సబ్ డివిజన్ పరిధిలో కుక్కునూరు మండలంలో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహిం చారు. పోలవరం సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.వెం కటేశ్వరరావు ఆధ్వర్యంలో కుక్కునూరు సీఐ ఎం.ర మేష్‌బాబు, కుక్కునూరు ఎస్సై ఎస్.రామకృష్ణ, సిబ్బంది కుక్కునూరు మండలం ఇబ్రహీంపేట గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి, రూ.19,700 స్వా. దీన చేసుకుని కేసు నమోదు చేశారు.

హమాలీల కూలి రేట్లు పెంచాలి



వినతిపత్రం అందజేస్తున్న కేవీరమణ, హమాలీలు

జంగారెడ్డిగూడెం: జిల్లా సహకార సొసైటీలో హమాలీలకు కూలి రేట్లు పెంచాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డ్‌లో డిపో మేనేజర్ నాగలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ రెండు న్నర సంవత్సరాల క్రితం సహకార సొసైటీ పాలక వర్గం కూలి రేట్లు పెంచారని, అప్పటి నుంచి ఇప్పటి అవే ధరలు కొనసాగిస్తున్నారన్నారు. నేడు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముఠామేస్త్రి ముప్పిడి అబ్బులు, గంపల శ్రీను, పోడిదోలు దుర్గా రావు, ముప్పిడి గంగారం తదితరులు పాల్గొన్నారు.